నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 బుధవారం14 జూన్ 2023



సర్టిఫికెట్ల కోసం జనం బారులు

నవతెలంగాణ - హన్వాడ

మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలు బారులుగా పిక్కిరిసిపోయింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బీసీలకు లక్ష రూపాయలు రుణాలు అందిస్తామని ప్రకటించడంతో ప్రజల్లో ఉత్సవాన్ని నెలకొంది ఉదయమే తహసీల్దార్ కార్యాలయం దగ్గరికి వందలాది మంది ప్రజలు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తీసుకునేందుకు జనాలు తండోపతండాలుగా కార్యానికి వస్తున్నారు. జూన్ 20న బీసి రుణాలకు చివరి తేదీ కావడంతో ఇప్పటికే వందలలో దరఖాస్తులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు తమ అప్లికేషన్ చేసుకోవడానికి లైన్లో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది



ఖరారు కాని సాగు అంచనాలు

- సమస్యల మధ్య ఖరీఫ్ సాగుకు అన్నదాతలు సమాయతం
- ఉమ్మడి జిల్లాలో 22 లక్షల ఎకరాల సాగు లక్ష్యం
- వరి, పత్తి పంటలు అధికంగా సాగయ్యే అవకాశాలు
- కానరాని పెసర, రాగులు, జొన్నలు
- ప్రజల చెంతకు చేరని పాలెం వ్యవసాయ పరిశోధనలు
- విత్తనాలు, ఎరువుల సరఫరాపై తేల్చని ప్రభుత్వం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గత ఖరీఫ్‌లో అధిక వర్షాలతో పంటలు చేతికి రాలేదు. ఈసారైనా. నష్టాల నుంచి గట్టెక్కాలని ఆశించిన రైతులకు కష్టాలు మొదలయ్యాయి. వ్యవసాయ అధికారులు ఇప్పటివరకు సాగు ప్రణాళిక ఇంకా ఖరారు చేయలేదు. ఖరీఫ్ సాగు రెండు 15 రోజులు ముందుకు జరపాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా సాగు చర్యలు తీసుకోవడంలో అధికారులు ఘోరంగా విఫలమౌతున్నారు. గతేడాదితో పోల్చితే పత్తి, వరి కంది పంటల సాగు ఘననీయంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. జూన్ మొదటి వారం నుండే ఈ ఏడాది ఖరీఫ్ మొదలవుతోంది. ప్రభుత్వం మాత్రం రెండు వారాల ముందే ఖరీఫ్ పనులు మొదలు పెట్టుకోవాలని సూచనలు చేసింది. మొదట జొన్న పత్తి, వరి పంటలతో పాటు కందులు, జొన్నల వంటి విత్తనాలు వేస్తారు. సాగుకు రైతులు దుక్కులను సిద్ధం చేశారు. ఉమ్మడి జిల్లాలో గతేడాది వివిధ రకాల పంటలు కలిపి మొత్తం 22, 76,320 ఎకరాలు సాగు అయ్యింది. ఇందులో పత్తి 8.50,340 ఎకరాలు సాగయ్యింది. వరి 6,75000 ఎకరాలు 345000 ఎకరాలలలో మొక్క జొన్న పంటలు సాగయ్యాయి. 75 వేల ఎకరాలు పండ్ల తోటలు, మరో రెండు లక్షలకు పైగానే కూరగాయలు, మిర్చి, వేరుశనగ తదితర వాణిజ్య పంటలు సాగవుతాయి. ఈసారి ఇంతకు మించి పంటలు సాగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎక్కువగా వాణిజ్య పంటలైన మిర్చి , వేరుశనగ, పత్తి పంటలను అధికంగా వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మహబూబ్‌నగర్ జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో 188830 ఎకరాలు సాగు కాగా ఈసారి 189917 ఎకరాలలో వరి పంట సాగయ్యే అవకాశాలున్నాయి. కందులు పోయనాసారి 10140 ఎకరాల్లో సాగయితే ఈసారి 12548 ఎకరాలల్లో సాగవుతోంది. జొన్నలు పోయిన సారి 11,671 ఎరాలు సగయ్యింది.13015 ఎకరాలు సాగవుతోంది. ప్రదానంగా పత్తి 99,536 ఎకరాలు సాగయ్యేది. ఈసారి 115845 ఎకరాలు సాగయ్యే అవకాశాలున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 3,26,567 ఎకరాలు సాగు కావల్సి ఉండగా 2020లో 355389 ఎకరాలు సాగయ్యింది.2021లో 327279 ఎకరాలు సాగు కాగా 2023లో 351781 ఎకరాలు సాగయ్యింది. ఈసారి 377917 ఎకరాలు సాగు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాణిజ్య పంటల ధరలు బాగా పెరిగే అవకాశాలు ఉన్నందున సాధారనంకు మించి సాగు అయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనాలు వేస్తున్నారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, కాంప్లెక్స్, ఎస్ఎస్‌పి మొత్తం కలిపి మహబూబ్‌నగర్ జిల్లాకు 96,305 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉంటుంది.

సిద్ధం కాని ప్రణాళికలు

ఖరీఫ్ సమయం ఆసన్నం అయినా... ఇప్పటికీ సాగు ప్రణాళిక తయారు కాలేదు. ముఖ్యంగా విత్తనాలు,ఎరువులు ఎంత మోతాదులో అవసరం ఉంటుందో అధికారులు నివేదికలు తయారు చేస్తున్నారు.ముఖ్యంగా విత్తనాలు, ఎరువులకు సంబందించి నివేదిక పంపగానే అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. ఆలస్యంగా విత్తనాలు వస్తే... సాగుకు కష్టం అవుతోంది. ముఖ్యంగా బ్లాక్ మార్కెట్‌లో నకిలీ విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం నివేదికను తెప్పించుకొని వెంటనే సాగుకు అవసరమైన వాటిని సరఫరా చేయాలని పలు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

చిరుదాన్యాలపై దృష్టి ఏది

నాగర్‌కర్నూల్ జిల్లా బిజనపల్లి మండల పరిధిలో పాలెం పరిశోదనాలయం ఉంది. ఇక్కడ చిరుదాన్యాల సాగు, అధిక దిగుబడుల వంగడాలకు సంబంచిన పరిశోదనలు జరగాల్సి ఉంది. తెలంగాణలోనే అధిక పరిశోదనలకు నెలవయిన పాలెం పరిశోదనాలయంలో మాత్రం రైతులకు ఎటువంటి అవగహన కల్పించడం లేదు. పెసర, కందులు, జొన్న , మినుముల వంటి విత్తనాల సాగు పెంపకంపై దృష్టి సారించడం లేదు. ఇప్పటికైనా పాలెం పరిశోదనాలయంలో చిరుదాన్యాలతో పాటు అధిక దిగుబులు ఇచ్చి వంగడాలను తయారు చేయాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

నూటికి 90 శాతం ఆధారపడే వ్యవసాయ రంగంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.ముఖ్యంగా అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలను రైతులకు అందజేయాలి. జొన్న, పెసర, కంది వంటి చిరుదాన్యాల సాగు పెంచేలా రైతులకు శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా సాగుకు అవసరమైన మౌళిక ఏర్పాట్లు చేయడం ద్వారా రైతులను ఆదుకోవాలి.

శ్రీనివాసలు,
రైతు సంఘం జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

వర్షాదారం మీద సాగయ్యే ఖరీఫ్ పంటలపై రైతులు ఆశలుపెంచుకున్నారు. ఇందులో ప్రధానంగా జొన్న, రాగులు, పెసర, కందుల వంటి విత్తనాలు వేయడానికి పాలెంలో పరిశోధనలు జరగాల్సి ఉంది. అయితే ఆదిశగా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేయడం లేదు. సాగునీరు లేని 80 శాతం పంట పొలాలలో వర్షాలు లేకుంటే వ్యవసాయం ముందుకు కదలదు. ఒక వైపు పకృతి వైపరిత్యాలు మరోవైపు పాలకులు నిరాధరణతో రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో 22 లక్షల ఎకరాలల్లో 80 శాతం భూములకు సాగు సౌకర్యం లేదు. దీంతో బోరు బావులు, కాల్వలు వర్షాదారం మీదనే సాగు చేస్తారు. ఖరీఫ్ మొదలయ్యి పక్షం రోజులయినా.. ఆశించిన స్థాయిలో సాగు ప్రణాళిక తయారు చేయలేదు.ఖరీఫ్‌లో సాగుకు విత్తనాలు,ఎరువులు,సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

నివేదికలు తయారు చేస్తున్నాం.

2023 ఖరీఫ్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు,సబ్సిడీలకు సంబందించి నివేదికలు తయారు చేస్తున్నాం. నివేదికలు తయారు కాగానే ప్రభుత్వానికి అందజేస్తాం. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని శాస్త్రీయ సాగును మొదలు పెట్టాలి. మట్టి ఆధారంగా విత్తనాలు ఎంపిక చేసుకొని సాగుకు సిద్దం కావాలి.

వెంకటేశ్వర్లు, జెడీఏ మహబూబ్‌నగర్ జిల్లా

జల శక్తి పనులను కేంద్ర బృందం పరిశీలన

నవతెలంగాణ - హన్వాడ

మండల పరిధిలోని మునుమోక్షం గ్రామంలో జల శక్తి అభియాన్ ఇండియా వారు మండలంలో పరిశీలించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలశక్తి అభియాన్ ఇండియా నోడల్ అధికారి శ్రీమతి పావు సామి బోసు ఐఏఎస్ హాజరయ్యారు. మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన జల సంరక్షణ పనులను శబ్దాములను గ్రామపంచాయతీ రూప్ ఇంకుడు విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పీడీ యాదయ్య, అడిషనల్ పీడీ జకియా సుల్తానా, ఏపీడీ శ్రీపాద వాటర్షెడ్ పీడీ సుష్మ ,ఎంపీపీ బాలరాజ్ ,నాయకులు రమణారెడ్డి కో ఆప్షన్ నెంబర్ మన్నాన్ ,గ్రామ సర్పంచ్ లక్ష్మి ఎంపీపీ ధనుంజయ గౌడ్, ఎంపీ ఓ వెంకటరెడ్డి, ఈసీ ప్రసాద్ రెడ్డి, కళ్యాణి శివరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లాలో భూగర్భ జలాలు బాగా పెరిగాయి

- కేంద్ర జలశక్తి అభియాన్ నోడల్ అధికారి పౌసామీబసు



నవతెలంగాణ-మహబూబ్ నగర్

పెరిగిన భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత రైతులు, ప్రజలపై ఉందని కేంద్ర జల శక్తి అభియాన్ నోడల్ అధికారి, ఐఏఎస్ అధికారి పౌసామీ బసు అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఆమె జిల్లాలోని పలు ప్రాంతాలలో భూగర్భ జలాల సంరక్షణ, నీటి సంరక్షణ భూగర్భ జలాల పెంపునకై జిల్లాల చేపట్టిన కార్యక్రమాలను తనిఖీ చేశారు . అనంతరం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్, అదనపు కలెక్టర్ కే. సీతారామారావు,సంబంధిత జిల్లా అధికారులతో సమావేశమయ్యారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మహబూబ్నగర్ జిల్లాలో కరువు చాయలు ఎక్కువగా ఉండేవని, అలాంటిది ఇప్పుడు జిల్లాలో చాలా మార్పు వచ్చిందని ,ముఖ్యంగా పచ్చదనం పెరిగిందని, వ్యవసాయం ,ఉద్యానం, మౌలిక సదుపాయాలు పెరిగాయని అన్నారు. ఎం ఆర్ ఎం కింద చేపట్టిన కాండకాల తవ్వకం, ఫీడర్ ఛానళ్లు ,ఊట కుంటలు, కాంటూర్ కందకాలు ,చెరువులను పూడికతీత వంటివి పెంచడం వల్ల భూగర్భ జలాలు బాగా పెరిగినట్లు గుర్తించామని తెలిపారు. గడచిన రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా పర్యటించడం జరిగిందని, ఇవన్నీ స్పష్టంగా తాము గుర్తించామని వెల్లడించారు. అయితే పెరిగిన భూగర్భ జలాలను దుర్వినియోగం కాకుండా సక్రమంగా వినియోగించుకోవాలని ఇందుకుగాను రైతులు పంటల విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని ,ఆరుతడిపంటలవైపు వెళ్ళాలని, ఆయిల్ పామ్ తోటలను పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న రెండు మూడు ఏళ్లలో ఇంకా అనేక మార్పులు వస్తాయన్నారు. అలాగే అటవీ శాఖ ద్వారా క్యాంప కింద అడవులలో చేసే నీటి సంరక్షణ కార్యక్రమాల వల్ల భూగర్భ జలాలు సైతం బాగా పెరిగాయని ,వీటన్నిటిని ఇంకా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వాన నీటి సంరక్షణ నీటి సంరక్షణ కై చేపట్టే చర్యలపై ఆమె సలహాలు సూచనలను కోరగా జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ మాట్లాడుతూ నీటి సంరక్షణ కార్యక్రమాలలో భాగంగా గతంలో చేపట్టిన నిర్మాణాలు పాడైపోయినందున తిరిగి వాటిని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, ప్రజలు, రైతులలో నీటి సంరక్షణ కార్యకమాలపై ఇంకా అవగాహన పెంచాలన్నారు.రెవెన్యూ, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ కే. సీతారామారావు, డిఎఫ్ఓ సత్యనారాయణ డి ఆర్ డి ఓ యాదయ్య ,ఆర్డీవో అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ప్రదీప్ కుమార్,మహమూద్ హుస్సేన్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వంతోనే మహిళలకు ఉన్నత స్థాయి



జడ్చర్ల : రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ అయ్యాక మహిళలకు ఉన్నత స్థాయిని కల్పించడం జరిగిందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళ సంక్షేమ దినోత్సవ సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అన్ని రకాలుగా గౌరవం కల్పించడం జరిగిందన్నారు. ఒంటరి మహిళలకు పెన్షన్, బీడీ కార్మికులకు పెన్షన్,ఆడ పిల్లల పెండ్లికి కళ్యాణలక్ష్మీ, ఆరోగ్యాలక్ష్మీ, వ్యవసాయ మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్లు, శిటీమ్స్, పోలీస్ శాఖలో 33/-రిజర్వేషన్లు, మహిళ ఉద్యోగులకు సెలవుదినాలు,మహిళలకు ప్రసూతి సెలవులు, అంగన్వాడీ టీచర్ల, ఆశవర్కర్ల జీతాల పెంపు, మహిళ డిగ్రీ కళాశా లాలు ఏర్పాటు, మరెన్నో వసతులు కల్పించారాన్నారు. అనంతరం జడ్పీ సీఈవో జ్యోతి మహిళలకు జ్ఞాపకాలు అందజేశారు. కార్యక్రమ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ దొరపల్లి లక్ష్మీ.కౌన్సిలర్లు, జ్యోతి, లత. పుష్పాలత,రమేష్, ప్రశాంత్ రెడ్డి, ఉమాశంకర్, మహేష్, మూఢ డైరక్టర్ ఇంతియాజ్ ఖాన్, జడ్పీటీసీ కల్యాణి,ఎంపీడీఓ ఉమాదేవి,నియోజక వర్గంలోని ఎంపీడీఓలు,రాజాపూర్,సూపర్‌వైజర్స్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పోలీసుల కష్టాలు తీర్చకుండానే దశాబ్ది ఉత్సవాల ?

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల కష్టాలు తీర్చకుండని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడి నారు. 1995 సంవత్సరంలో సెలక్షన్ అయిన వారికి ఇప్పటివరకు పదోన్న తులు ఎందుకు కల్పించలేదని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం ఆటాసంగా ఏర్పాటు చేసిన కొత్త పోలీస్ స్టేషన్లలో ఇప్పటివరకు నియామకాలు వారు గుర్తు చేశారు. మూడు నెలలుగా పోలీసులకు సంబంధిత సెలవులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ సెలవులు ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేసిన ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తే వారి కుటుంబాల పిల్లలకు ఫీజులు చెల్లించే అవకాశం ఉందని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత అమలు కావడం లేదని వారు గుర్తు చేశారు ఏ ఆసుపత్రిలో వెళ్ళిన పోలీస్ కుటుంబాలకు వైద్య సేవలు అందించడం లేదని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. గత పిఆర్సి ప్రతిపాదించిన అదనపు ఎస్ఆర్ఏ 8శాతం, 2000 రూపాయలు ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. హెచ్ ఆర్ ఎం ఎస్ న్యూ సిస్టం దేశంలోని 15 రాష్ట్రాల్లో అమలు అవుతున్న తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. జిల్లాలోని పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు ఒక్కసారి ఆలోచించాలని తెలంగాణ రాష్ట్రం రాకముందు తరువాత మీ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రయోజనాలు గుర్తుచేసుకొని మా పార్టీ అండగా నిలబడాలని వారు కోరారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై నేర సమీక్ష

మహబూబ్‌నగర్ : జిల్లాలో రోడ్డు ప్రమాదాలు బాగా జరుగుతున్నాయని స్థలాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కే నరసింహ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ మహబూబ్ నగర్ రూరల్ సర్కిల్, జడ్చర్ల టౌన్ మరియు జడ్చర్ల రూరల్ సర్కిల్ పరిధి, నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతు.. పెండింగ్ లో వున్న గ్రేవ్ మరియు నాన్ గ్రావ్ కేసులగురించి తెలుసుకోని వాటిని త్వరితగతిన పూర్తిచేయమని అధికారులకు ఆదేశాలిచారు. రోడ్డు ప్రమాదంలో చాలా జరుగుతున్నాయి, ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి త్వరిత గతిన నివారణ చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రాములు, డీఎస్పీలు మహేష్, రమణారెడ్డి, మహబూబ్ నగర్ రూరల్ సిఐ రాజేశ్వర్గౌడ్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జములప్ప మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

మహిళలకు భరోసానిచ్చిన సర్కారు మాది : మంత్రి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ప్రభుత్వంలో ఆడపిల్లలకు ప్రాధాన్యత పెరిగిందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సమాజంలో ఆడ, మగా తేడా లేదని, అందరూ సమానమని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం మహిళల్లో ధైర్యం, విశ్వాసాన్ని, భరోసాను కల్పించిందని, మహిళా సంక్షేమంలో భాగంగా అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా మహిళల సంక్షేమంలో భాగంగా పౌష్టికాహారం, పిల్లలకు బాలామృతం, స్కానింగ్ సెంటర్లు, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, వివిధ పథకాల కింద పట్టాలను మహిళల పేరు మీద ఇస్తున్నామని, అంగన్వాడీ వర్కర్లను టీచర్లుగా మార్చామని, ఆయాలను హెల్పర్లుగా నియమించి వారి గౌరవంతో పాటు, గౌరవ వేతనాన్ని కూడా పెంచామని, మహిళల కోసం షీ టీమ్స్, రక్షణ చట్టాలను ఏర్పాటు చేయడమే కాకుండా ,వాటిని కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహబూబ్నగర్లోని శిల్పారామం లో నిర్వహించిన మహిళ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు మహబూబ్నగర్లో 14 రోజులకు ఒకసారి తాగునీరు వచ్చేదని ,నీటికోసం మహిళల పడ్డ కష్టాలు మరువలేని అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం రాకముందు 200 రూపాయల పెన్షన్ వస్తే ఇప్పుడు 2000 రూపాయలు ఇస్తున్నామని, అలాగే వికలాంగులకు ఇస్తున్న 3000 రూపాయలను రూ.4016 కు పెంచామని, వితంతులు,బీడీ కార్మికులు,వంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నామన్నారు. దేశంలో ఎవరు ఇంత మొత్తంలో పెన్షన్లు ఇచ్చినవారు లేరని, ఇది ఇండియాలోనే మొట్ట మొదటిసారి ఇంత మొత్తంలో పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు. సమాజంలో 99% ఆడపిల్లలే తల్లి దండ్రులను బ్రతికించుకుంటున్నారని, ఆడపిల్ల దైవంతో సమానమని ఆయన అన్నారు. తల్లి బిడ్డను కనేందుకు ఎన్ని కష్టాలు పడిందో తర్వాత కూడా అన్ని కష్టాలు పడుతుందని, అలాంటి తల్లుల కోసం తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు .మహిళల కోసం మరిన్ని పథకాలను ఆమలు చేసి వారి సంక్షేమాన్ని కృషి చేస్తా మని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింలు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, వైస్ చైర్మన్ గణేష్, ఎంపీపీ సుధా శ్రీ, వైస్ ఎంపీపీ అనిత ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, ఎల్ డి ఎం భాస్కర్ ,జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, బి సి వెల్ఫేర్ అధికారి ఇందిర, సి పి ఓ దశరథం,మత్స్య శాఖ ఏ డి రాధా రోహిణి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సిడిపిఓ శైలశ్రీ, కౌన్సిలర్లు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యకమానికి హాజరయ్యారు .



ప్రజలకు తగునీటి సమస్య తీర్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం: ఎమ్మెల్యే



బాలానగర్ : మారుమూల ప్రాంతాల ప్రజలకు తాగునీటి సమస్య తీర్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఉడిత్యాల గ్రామంలో రైతు వేదిక భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మిషన్ భగీరథ మిషన్ కాకతీయ రైతు వేదిక భవనాలు రైతులకుఒక వరమని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలలో 15 గ్రామ పంచా యతీలు గిరిజన తండాలో ఉన్నాయి. ప్రతి గిరిన తండాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకం మిషన్ భగీరథ నీళ్ళు సరఫరా చేస్తున్నామని ఆయన అన్నారు. గతంలో నీళ్ల లేవని కాలి బిందెలతో ఎంపీడీవో కార్యాలయాలను ఇబ్బందం చేసేవారు. ఎంపీపీ జడ్పీటీసీ సర్పంచ్ ఎమ్మెల్యే లను ప్రతిరోజు ఫోన్ ద్వారా విసిగించే వారని నేడు అలాంటి సమస్య లేదని ఆయన అన్నారు. మిషన్ భగీరథ ట్యాంకులు ఉన్నాయి ప్రతి ఇంటికి కృష్ణ నీళ్ల త్రాగుతూ హాయిగా కాలం గడుపుతున్నారని ఆయన గుర్తు చేశారు గతంలో కిలోమీటర్ దూరం వ్యవసాయ బోర్ల నుండి నీళ్ల తెచ్చుకొని కాలం గడిపేవారు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఆదేశాల అనుసారం మొత్తం ప్రజలందరికీ త్రాగునీటి సమస్య ఇచ్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఆయన అన్నారు గత ప్రభుత్వాలు ఎన్నడూ ఇటువంటి కార్యక్రమం చేసిన పాపాన పోలేదని ఆయన గుర్తు చేశారు మిషన్ కాకతీయ తో చెరువులలో వండర్ మట్టి తీయడంతో చెరువులలో నీటి నిలువ పెరుగుతూ బోరుబావులలో నీటిమట్టం పెరిగిందని రైతులు ఎక్కువగా బోరుబావుల కింద వ్యవసాయ సేద్యం చేస్తున్నారని అన్నారు ఇప్పటికే చెరువులు ఎండిపోయి త్రాగడానికి నీటికి మూగజీవాల సైతం ఇబ్బంది పడేవారు ప్రస్తుతం అలాంటి సమస్య ఎక్కడ లేదని ఆయన అన్నారు ఇప్పటికి చెరువులలో నీరు పుష్కలంగా ఉందని రైతులు ఆనందోత్సవంతో ఉన్నారని అన్నారు.

కొత్తకోట దయాకర్ రెడ్డి హఠాన్మరణం

- రాజకీయ ఉద్దండోనికి పలువురు నివాళి
- కొత్తకోట దయాకర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మక్తల్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి జాతీయ కార్యదర్శి కొత్తకోట దయాకర్ రెడ్డి అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. 1958 ఆగస్టు 18న నర్వ మండలం పర్కాపూర్ గ్రామంలో జన్మించిన దయాకర్ రెడ్డి డిగ్రీ వరకు విద్యాభ్యాసం చేశారు. తెలుగుదేశం పార్టీలో చేరి 1989లో అమరచింత అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. 1994, 1999 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలోను దయాకర్ రెడ్డి ఇదే నియోజకవర్గం నుండి గెలిచారు. 2004లో జరిగిన ఎన్నికలలో ఆయన ఓటమిపాలు అయ్యారు. 2009 లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఆయన మక్తల్ నుండి పోటీ చేసి గెలుపొందారు. అదే సమయంలో ఆయన సతీమణి సీతా దయాకర్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు. దేశంలో భార్యాభర్తలు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో సీతా దయాకర్ రెడ్డి దంపతులు నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తరువాత 2014, 2018 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో పోటీ చేసి ఆయన ఓటమిపాలు అయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక రాజకీయంగా పలు అవకాశాలు వచ్చినప్పటికీ టీడీపీలోనే ఆయన కొనసాగారు. కాగా గత కొన్ని సంవత్సరాలుగా ఆయన క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డారు. రానున్న ఎన్నికలలో తగిన నిర్ణయం తీసుకొని ఏదైనా ప్రధాన రాజకీయ పార్టీలలో చేరాలని ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ఆయన ఆరోగ్యం మరింత విషమించింది. గత కొన్ని నెలలుగా వైద్య సేవలు పొందుతున్నప్పటికిని ప్రయోజనం లేకపోయింది. ఆయన మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. దయాకర్ రెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

అభిమన్యు రెడ్డి చొరవతో ఐమాక్స్ లైట్లు, అండర్ డ్రైనేజ్



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల్ దొండ్లపల్లి గ్రామపంచాయతీలో యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి తమ సొంత డబ్బులతో హైమాక్స్ లైట్స్ వెయిస్తా అని హామీ ఇచ్చారు. వెంటనే సొంత ఖర్చులతో హైమాక్స్ లైట్స్, దొండ్లపల్లి గ్రామంలో వెలుగులు నింపి, దొండ్లపల్లి గ్రామంలో 1వ వార్డులో సొంత నిధులతో 25 మీటర్ల అండర్ డ్రైనేజి కాలువ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువనేత అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చిన నేను ముందు ఉంటూ అని, గ్రామల అభివృద్ధి విషయంలో ఎల్లవేళలా నేనే తోడుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యనాయక్, రాఘవపూర్ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ యాదమ్మ, అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, వార్డుమెంబెర్స్ లింగం, పండ్ల చెన్నయ్య, అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, శేఖర్ రెడ్డి, పుల్లారెడ్డి, నాయకులు పండ్ల ఆంజనేయులు, రామస్వామీ, శ్రీధర్, కత్తెర రాములు, వంశీకృష్ణ గౌడ్, కత్తెర శివ ప్రసాద్, నెల్లి శివకుమార్, చాకలి రామకృష్ణ, కుర్వ బాలస్వామి, పండ్ల శ్రీను, కటేకే మహేష్, కత్తెర శ్రీనివాస్, రాకేష్ గౌడ్, నాగరాజు, కుర్వ రామస్వామి, రాజామోని చెన్నకేశవులు, భాస్కర్ పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్లను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కోల్ శ్రీపర్ల సమస్యలు పరిష్కారమైద్దామని ఎంతో ఆశగా ఉన్న చివరకు ఈ ప్రభుత్వము కూడా నిరాశపరిచిందని స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన అన్నారు. మంగళవారం. స్కూల్ స్వీపర్ల సమస్యలపై ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జెడ్పి సీఈవో ఆఫీస్ ముందల ధర్నా చేశారు. అనంతరం జిల్లా పరిషత్ లో సీఈవో సూపర్డెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ స్లీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్కూల్స్ స్కూల్ సీపర్ల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశపడ్డ చివరికి నిరాశన మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల ఉద్యోగులకి జీతాలు పెంచుతూ జీవోలు తెచ్చింది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించింది కానీ స్కూల్ సిపార్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదన్నారు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాల జడ్పీ సీఈఓ ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఘటన గారు మాట్లాడుతూ స్కూల్ స్వీపర్లకి నెలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని అట్లాగే సీపర్లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని చనిపోయిన స్కూల్ సిఫార్ల వారసులకు వారి కుటుంబంలో ఎలాంటి షరతులు లేకుండా ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు వెంకటయ్య గౌడ్ నరసింహులు, బాల గౌడ్, చిన్నరాయుడు, బాలనాగయ్య బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



సీఎం పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే హర్షం

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

ముఖ్యమంత్రి గద్వాల జిల్లా పర్యటన విజయవంతమైన సందర్భంగా గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్మించిన టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్పీ కార్యాలయాలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభను జిల్లా ప్రజలు విజయవంతం చేయడం పట్ల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బహిరంగ సభను విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు.

14న వైద్య ఆరోగ్య దినోత్సవం

నవ తెలంగాణ- వనపర్తి

దశాబ్ది వేడుకలలో భాగంగా ఈ నెల 14వ తేదీన వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "వైద్య ఆరోగ్య దినోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలు వనపర్తి పట్టణం, రాజనగరం రోడ్డు యందు కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10.0 గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావున అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన సూచించారు.

అవకాశాలతో అన్నింట్లోనూ మహిళా సత్తా

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- వైభవంగా మహిళా సంక్షేమ దినోత్సవం



నవతెలంగాణ- వనపర్తి

మహిళలు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, అన్ని రంగాలలో రాణిస్తూ మహిళా శక్తిని చాటుతున్నారని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన "తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం" వేడుకలకు జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో మహిళలకు విద్య అభ్యసించకపోవటం, బాల్య వివాహాలు ఉండేవని, ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కుటుంబంలో చిన్న వయస్సు నుండి బాలికలను, బాలురను సమానంగా పెంచాలని, స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమేనని ఆయన అన్నారు. ప్రతి పనిలోనూ మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, లింగ వివక్ష రూపుమాపాలని ఆయన అన్నారు. భారత దేశంలో అత్యధిక జనాభా, గ్రామాలు ఉండడం, వ్యవసాయ రంగం ప్రధాన వృత్తిగా ఉండడం చేత మహిళలు అన్ని రంగాలలో వెనకబడిపోయారని, ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశంగా మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్నారని ఆయన అన్నారు. మహిళలను స్త్రీ మూర్తిగా ఆరాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి, రాణిరుద్రమ, సమ్మక్క సారక్క, సావిత్రీబాయి పూలే, ఇందిరాగాంధీ వంటి మహిళలు నేటి తరానికి ఆదర్శం అని మంత్రి సూచించారు. నేటి తరంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని, విజయాలు సాధిస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మంత్రి మహిళా సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో చురుకుగా పాల్గొని ఉన్నత స్థాయిలను అదిరోహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం మహిళా పారిశ్రామికులను ప్రోత్సహిస్తున్నదని, మహిళలు ఎంతో నైపుణ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని ఆయన అన్నారు. వివిధ రంగాలలో అభివృద్ధి సాధించిన మహిళలను గుర్తిస్తూ, ప్రశంసా పత్రాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్, ఆర్డిఓ పద్మావతి, జిల్లా అధికారులు, మహిళలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







ఐలు రాష్ట్ర మూడవ మహాసభల గోడపత్రిక విడుదల



నవతెలంగాణ - వనపర్తి

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా గోడపత్రిక ను వనపర్తి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.మోహన్ కుమార్ యాదవ్, ఐలు రాష్ట్ర నాయకులు, అడ్వకేట్ పురుషోత్తం ఆధ్వర్యంలో మంగళవారం విడుదల చేశారు. ఐలు మహాసభలకు జిల్లా నుంచి లాయర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. గోడపత్రిక విడుదల చేసిన వారిలో సీనియర్ న్యాయవాదులు అబ్దుల్ గని, విజయభాస్కర్, ఉత్తరయ్య, మహిళా న్యాయవాదులు శ్రీదేవి, దివ్య, జూనియర్ న్యాయవాదులు భరత్ కుమార్, చిరంజీవి, ఖలీల్ పాషా, రఘు న్యాయవాదులు పాల్గొన్నారు.

లక్ష రూపాయల ఆర్థిక సయానికి గడువు తేదీ పెంచాలి



వనపర్తి : వెనుకబడిన తరగతుల వారికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం విధించిన గడువు తేదీని వచ్చేనెల 10వ తేదీ వరకు పొడిగించాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మంగారి టెంపుల్ దగ్గర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని గురించి జిల్లా అధ్యక్షులు ముమ్మడి పరమేశ్వర ఆచారి మాట్లాడుతూ ఈమధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులు చేసుకొనే వారికి తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించి ఆన్లైన్లో అప్లై చేసుకోవడం కోసం క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ కచ్చితంగా జతపరచాలని నిర్ణయించిందన్నారు. మీ సేవలో అప్లై చేసుకున్న క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు నాలుగైదు రోజులు టైం పడుతుందని గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం ఈనెల 20 తారీకు వరకే అప్లికేషన్లు తీసుకుంటామని డెడ్లైన్ పెట్టినందున దాన్ని వెనక్కి తీసుకొని వచ్చేనెల 10వ తారీఖు వరకు అప్లై చేసుకునే విధంగా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా 2016 సంవత్సరంలో విశ్వబ్రాహ్మణులకు 250 కోట్లు గౌరవ సీఎం ప్రకటించి నేటి వరకు అమలు చేయలేదని, ఇప్పుడైనా కులవృత్తి నమ్ముకుని వృత్తిపై ఆధారపడ్డ కమ్మరి, వడ్ల, కంసాలి, కంచరి శిల్పి, వృత్తులు చేసుకుని జీవించే వారికి ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలని ఆయన కోరారు. నిరుపేదలైన విశ్వబ్రాహ్మణులకు డబల్ బెడ్ రూములు ఇవ్వాలన్నారు. ప్లాట్ ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, లేనిపక్షంలో వనపర్తి జిల్లాలో ఉండే విశ్వబ్రాహ్మణ జాతిని పెద్ద ఎత్తున సమకూర్చి కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భిక్షపతి ఆచారి, టౌన్ అధ్యక్షులు పి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తిత్తి మాటలతో ఉదరకొట్టారు



జోగులాంబ గద్వాల : ఉత్తిత్తి హామీలతో ఉదరగొట్టారని మాటల గారడీతో మసి పూసి మారేడు కాయ చేశారని జేఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం తెలంగాణ జన సమితిజోగులాంబ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన భాగంగా గద్వాల ప్రజలు గంపెడు ఆశలతో ఎదురు చూశారు ప్రజల ఆశలు నిరాశలుగా మిగిలాయని ఆయన అన్నారు ఉత్తిత్తి హామీలతో ఉదరగొట్టారని మాటల గారడీతో మసి పూసి మారేడు కాయ చేశారని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాకుఏ కొత్త ఒక్క హామీ ఇవ్వలేదని పాతా హామీలు తీర్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ఆర్డీఎస్ పై స్పష్టమైన హామీఇవ్వలేదున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మెడికల్ కాలేజీ మాటకులకే పరిమితం గాని విధివిధానాల జీవో గాని ప్రకటించ లేదన్నారు. గుర్రం గడ్డ బ్రిడ్జి నిర్మాణం నిధులు కొరత తీర్చలేదు నడిగడ్డ నిరుద్యోగులకు ఉపాధికైఎలాంటి పరిశ్రమ అభివృద్ధి చెందలేదని విద్యాపరం వెనుకబడిన ఈ జిల్లాకు యూనివర్సిటీలు కాలేజీలు రాలేదన్నారు. ముఖ్యమంత్రికి జోగులాంబపై భక్తి ఉంటే అమ్మ గుడి ఎందుకు అభివృద్ధి చెందాలేదని ప్రశ్నించారు.99 ప్యాకేజీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని జూరాల ప్రాజెక్టు దగ్గర వంతెన నిర్మాణం ప్రతిపాదనలు ఎంతవరకు వచ్చాయని ఆయన అన్నారు పేదలకు పెద్ద సమస్యగా ఉన్న ఇంటి ప్లాట్లు డబల్ బెడ్ రూమ్ సమస్య తీరలేదని అన్నారు. బీచుపల్లి ఆయిల్ మిల్ గద్వాల పాలకేంద్రం క్రీడాకారులకు క్రీడా మైదానం పేదల దవఖాన పెద్ద ఆసుపత్రి అభివృద్ధి మౌలిక వసతులు నిధులకొరత పట్టించుకునే నాధుడు లేడనిరాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా నడిగడ్డ ప్రజలుగంప ఆశలతో ఎదురుచూసిన ఉత్తిత్తి మాటలతో ఉదర గొట్టారని ఆరోపించారు. ప్రభుత్వ ధనంతోకోట్లు ఖర్చు చేసిప్రచారం చేసుకున్న ఇది తెలంగాణ ప్రజలకు అప్పే గానిపేద ప్రజలకు అభివృద్ధి కాదని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ జన సమితిజోగులాంబ జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ కన్వీనర్ వీరభద్రప్ప నందిన్నె వీరేష్ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను వెలికితీయడమే ఐక్యత పౌండేషన్ లక్ష్యం..

నవ తెలంగాణ- వెల్దండ

గ్రామీణ క్రీడాకారులను వెలిగితీసి వారిని ఉన్నత స్థాయికి చేర్చడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వరప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన తాలుకా స్థాయి క్రికెట్ టోర్నమెంటును వరప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలపట్ల ఆసక్తిగా ఉన్న యువత కు అండగా ఉంటామని అన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పర్వతాలు , శ్రీనివాస్ ముదిరాజ్ , బాలకృష్ణ , పడకంటి వెంకటేష్ , గుత్తి చంద్రశేఖర్, క్రీడాకారులు సలేశ్వరం , ప్రహ్లాద్ ,బాలకృష్ణ ,శంకర్ , శ్రావణ్, కేశవ్ , శ్రీకాంత్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కష్ట జీవుల విముక్తికి ఏకైక మార్గం ఎర్రజెండా

- బీజేపీ విధానాలతో పెరుగుతున్న విద్వేషాలు, అసమానతలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ- వనపర్తి

కష్టజీవులు విముక్తికి ఏకైక మార్గం ఎర్రజెండా అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ సర్కార్ కార్పొరేట్ శక్తులకి 11 లక్షల కోట్ల రూపాయలు పన్ను రాయితీ ఇచ్చిందన్నారు. ప్రపంచంలో ఆదానిని అతిపెద్ద రెండో కుబేరుడుగా ఎదగడానికి ప్రధాని మోదీయే కారణం అన్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలుగా జీవిస్తున్న 40 కోట్ల మంది కూలీలకు కేవలం 60వేల కోట్ల రూ. లు మాత్రమే బడ్జెట్ లో కేటాయించిందని చెప్పారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానం నీటి మూటగా మార్చిందన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందన్నారు. ఈ కోడ్ లు కోటీశ్వర్లకు మేలు చేస్తాయని చెప్పారు. రాజ్యాంగం రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్ని%శీ%చడాన్ని బీజేపీ ప్రభుత్వం నేరంగా పరిగణిస్తుందన్నారు. ఇది దేశ సమైక్యతకు నష్టం అన్నారు. ఒరిస్సా బలాసోర్ రైలు దుర్ఘటనకు మోడీ సర్కారు రైల్వే ప్రైవేటీకరణ విధానాలే కారణమని చెప్పారు. రైల్వేలో 3.30 లక్షల ఖాళీ ఉద్యోగాలు సిగ్నల్ వ్యవస్థను ఆధునీకరించకపోవడం, మోడీ రైల్వేలను అమ్మడం వంటి దుష్ట విధానాలే కారణమన్నారు. రాష్ట్రపతిని పార్లమెంట్ భవన ప్రారంభానికి ఆహ్వానించకపోవడం ఓ మహిళ ఆదివాసీ బిడ్డను అవమానించారని చెప్పారు. రాష్ట్రంలో పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఇప్పటికే 26 జిల్లాల్లో 61 కేంద్రాలలో సీపీఎం నాయకత్వంలో పేదల గుడిసెలు వేసుకున్నారని, వారికి 58, 59 జీవోలు ప్రకారంగా పట్టాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు, డి బాల్‌రెడ్డి, జి ఎస్ గోపి, ఎం ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆయిల్ పామ్ సలహామండలి సభ్యునిగా వనపర్తి మాజీ మార్కెట్ చైర్మన్ కూచూరు లక్ష్మారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర ఆయిల్ ఫామ్ సలహా మండలి సభ్యులుగా వనపర్తి మార్కెట్ మాజీ చైర్మన్ కూచూరు లక్ష్మారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో శుభాభినందనలు తెలిపారు. వనపర్తి జిల్లా ఘనపూర్ మండలంలోని కమల్లోద్దీన్ పూర్ గ్రామానికి చెందిన కూచూరు లక్ష్మారెడ్డి వనపర్తి జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఉంటూ ప్రజలకు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సలహా మండలి సభ్యునిగా చేర్పించామన్నారు. పంటల మార్పిడిలో భాగంగా ఆయిల్ పామ్ సాగును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వేగంగా ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తోందన్నారు. ఏడాదిలో లక్ష ఎకరాలలో నూతనంగా రాష్ట్రంలో ఆయిల్ పామ్ రికార్డ్ స్థాయిలో సాగు అయిందన్నారు. వనపర్తి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు వైపు రైతాంగం పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఆయిల్ పామ్ సాగును మరింతగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం సలహామండలిని ఏర్పాటు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.

కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి పట్ల పలు పార్టీ నాయకుల సంతాపం



ఆత్మకూర్‌లో..

నవతెలంగాణ- వనపర్తి

మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి చెందడం బాధాకరమని, ఆయన మృతి జిల్లాకు, ఆ పార్టీకి తీరనిలోటని మంత్రి గుర్తు చేశారు. దయాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని మంత్రి భగవంతుడిని ప్రార్థించారు.

వనపర్తి :మాజీ శాసనసభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి మహబూబ్నగర్ జిల్లాకే గాక తెలంగాణ ప్రాంతానికి తీరనిలోటు అని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. మూడు సార్లు మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన దయాకర్ రెడ్డి తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం కట్టుబడి ఉన్నారని, వారు నిరంతరం ప్రజా సేవ కోసం అంకితభావంతో కృషిచే శారని పేర్కొన్నారు. తాను కేంద్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించినప్పుడు వారు మఖ్తల్ నియోజకవర్గం, మహబూబ్ నగర్ జిల్లాలోని అనేక సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చి సమస్యలు వరిష్కారమయ్యేవరకు విశ్రమించేవారు కాదని గుర్తు చేశారు. దయాకర్ రెడ్డి దంపతులు తనకు మంచి మిత్రులని, వారితో తనకున్న సాన్నిహిత్యాన్ని బండారు దత్తాత్రేయ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానని, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలన్నారు. ఈ కష్ట సమయంలో వారి సతీమణి సీతా దయాకర్ రెడ్డికి, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ తెలియజేశారు.

ఆత్మకూర్ :అమర చింత మాజీ శాసన సభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి మంగళవారం తెల్లవారుజామున హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ లో చివరి శ్వాస విడిచారు.ఈయన గత కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు.దయాకర్ రెడ్డి అమరచింత నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు .విభజన అనంతరం మక్తల్ నుండి కూడా ఎమ్మెల్యేగా ఒకసారి గెలుపొందడం జరిగింది. ఈయన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కూడా పనిచేశారు. ఈయన స్వస్థలం మహబూబ్నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం పరకాపురం గ్రామం. ప్రముఖుల నివాళులు ..మాజీ ఎమ్మెల్యే దయాకర్ రే పార్థివదేహాన్ని హైదరాబాద్ నుండి ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మధ్యాహ్నం స్వగృహానికి పర్కాపురానికి కుటుంబ సభ్యులు భౌతికాయాన్ని చేర్చారు.ఈ సందర్భంగా ప్రముఖులు సందర్శించి భౌతికగా ఖాయానికి పూలమాలలు అర్పించారు.



పాడే మోసిన చంద్రబాబు నాయుడు.,

దయాకర్ రెడ్డి దహన సంస్కారాలు నిమిత్తం పార్థివ దేహాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగృహం చేరుకుని దయాకర్ రెడ్డి పార్థీవ దేహం, పాడె మోయడం జరిగింది . ఈ సందర్భంగా ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తిగా చంద్రబాబు నాయుడు పేర్కొనడం జరిగింది .మరియు ప్రస్తుత ఎమ్మెల్యే చిట్టెం రాం మ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ,కే నాగరాజు గౌడ్ ,పోలీస్ చంద్రశేఖర్ ,బిజెపి నాయకులు జలంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

తాత్కాలిక ఉపాధ్యాయుల కొరకు దరఖాస్తులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమం గురుకుల విద్యాలయాల సంస్థకు చెందిన 6 పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు తాత్కాలిక పద్ధతిన ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి రఘు తెలిపారు. ఈనెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు ఇటికాల మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నిర్వహించే డెమోకు అర్హత కలిగిన నిరుద్యోగులు హాజరు కావాలన్నారు .తెలుగు-6హిందీ-2 ఆంగ్లం-12 గణితం-13 ఫిజికల్ సైన్స్-5 బయోసైన్స్-4 సోషల్-13 చొప్పున తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

ఐటిఐ కళాశాలలో ప్రవేశాల గడువు పొడిగింపు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ కళాశాలలో 2023 -24 2023 - 25 విద్యా సంవత్సరానికి ఎన్సివిటి పాట్రాన్ కింద ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సులకు మొదటి విడత దరఖాస్తు గడువును ఈ నెల 19 వరకు పొడిగించినట్లు గద్వాల జిల్లా కన్వీనర్ ఎస్వివి సత్యనారాయణ తెలిపారు. 8, 10 తరగతులు ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాతీయస్థాయి కరాటేలో కొత్తకోట విద్యార్థుల సత్తా



నవ తెలంగాణ-కొత్తకోట

నెల 11,12 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం లోని గాజువాకలో నిర్వహించిన రెండవ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు 2023 నిర్వహించారు. ఈ పోటీలకు దాదాపు 2వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు కొత్తకోటకు చెందిన గాడ్స్ అన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారని క్లబ్ పౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. విద్యార్థులు అండర్ 09 సంవత్సరాల కాటస్ విభాగంలో విజయ్ కుమార్, కొండూజు దుర్గాప్రసాద్ చారి బంగారు పతకాలు సాధించారని తెలిపారు. అండర్ 09 సంవత్సరాల కుమ్మితే విభాగంలో కొండూజు దుర్గాప్రసాద్ చారి బంగారు పథకం. విజయ్ కుమార్ బంగారు పతకం సాధించారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను సీనియర్ కరాటే మాస్టర్స్ ఆంధ్ర ప్రదేశ్ ఎండి సలీం,ఎండి ఫయాజ్, మరికొందరు మాస్టారు విద్యార్థులను టీం కోచ్ ఎండి ఇంతియాజ్, బెస్ట్ మాస్టర్ అవార్డుతో శాలువాలతో అభినందించారు. గెలుపొందిన విద్యార్థులను డిప్యూటీ ఫౌండర్స్ జాఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్, సీనియర్ కరాటే మాస్టర్స్ మంజునాథ్, జే సుమ, శివరాజ్, ఎండి జాంగిర్ విద్యార్థులను అభినందించారు.

రేపటి నుంచి పోలీస్ అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల



ఎస్సై, కానిస్టేబుల్ స్థాయి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా తుది రాత పరీక్షలో అర్హత సాధించిన జోగుళాంబ గద్వాల్, వనపర్తి జిల్లాలకు చెందిన వారి ధ్రువ పత్రాలను రేపటి నుండి ఈ నెల 24 తేది వరకు 4967 మంది అభ్యర్థుల వెరిఫికేషన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ. ఓ సతీష్ గారి అధ్వర్యంలో ప్రత్యేక బృందం పరిశీలించడం జరుగుతోందని జిల్లా ఎస్పీ కె సృజన తెలిపారు.అభ్యర్థులకు కేటాయించిన తేదిన ఉదయం 09 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం లో రిపోర్ట్ చేయవలసి ఉంటుంది.మహిళ అభ్యర్థులు ఉదయం 08 గంటలకే జిల్లా పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలి. మండలి వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న ఇంటిమేషన్ లెటర్ ను తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు వివరాల్లో సవరణలు అవసరం లేని అభ్యర్థులు నేరుగా పత్రాల పరిశీలన చేసుకోవచ్చు. ఒకవేళ సవరణ కోసం ఇప్పటికే ఆన్లైన్ లో అర్జీ పెట్టుకొని ఉంటే ఆ ప్రతి నీ తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి. అభ్యర్థి సమక్షంలో నే ఆ సవరణ లను అధికారులు ఆమోదిస్తారు. అభ్యర్థులు డ్రైవింగ్ కు సంబందించిన పత్రాలు వెంట తెచ్చుకోవాలి. అభ్యర్థులు ఒరిజనల్ ధృవీకరణ పత్రాలతో పాటు ఫోటో కాఫీలను తీసుకురావాలి. వాటిని పరిశీలించిన అనంతరం వచ్చే అర్హత పత్రం లో సంతకం చేయడం తో ప్రక్రియ పూర్తి అవుతుంది.24 వ తేది 267 మంది హాజరుకానున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.



మహిళా సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

• ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ -కొల్లాపూర్

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తూ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని మహబూబ్ ఫంక్షన్‌హాల్లో పెద్దకొత్తపల్లి, కోడేరు, కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాలకు చెందిన 214 మందిల బ్ధిదారులకు 6, 12,15,000 చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు అన్నిరంగాల్లో రాణించే విధంగా వారిని చైతన్యపర్చి మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. మహిళా సంక్షేమానికి పాటు పడిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ప్రభుత్వం మహిళలకు శ్రీనిధి పథకం ద్వారా వడ్డీలేని రుణాలను అందజేస్తోందన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి పొందాలని కోరారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించినప్పుడే దేశం ప్రగతి పథంలో ముం దుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతి నిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దయాకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



నవ తెలంగాణ- కందనూలు

మాజీ శాసనసభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మూడు దశాబ్దాల పాటు పార్టీ ప్రతిష్ట కోసం ఎంతో కృషిచేసిన మహా మనిషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక కార్యదర్శి బాలకృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ జాఫర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, స్వామి, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్



నవతెలంగాణ- పెంట్లవెల్లి

గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్60ప్రకారం వేతనాలని పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ డిమాండ్ చేశారు. మండలంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో రామయ్యకు సమ్మెనోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరికీ జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 21న సమ్మెలోకి వెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కో-శాధికారి చిట్టెమ్మ, అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్మికులు గంగులు, చందు, చెన్నమ్మ, అమ్ములమ్మ, ఈశ్వర్, లక్ష్మీదేవమ్మ పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల ప్రచారాలు ఆపాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్



నవ తెలంగాణ -కందనూలు

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించకుండా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాల యాజ మానులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రంలో మంగళవారం డీఈవోకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్ మాట్లాడుతూ.. టెక్నో జి టెక్నో ఇంటర్నేషనల్ పేర్లతో ప్రజలను మోసంచేసి విద్యార్థులకు నాణ్యమైనవిద్యను అందించకుండా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నా పాఠశాలల యాజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి పూర్తిగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా సంవత్సరానికి నాలుగు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని, నాణ్యమైనటువంటి మధ్యాహ్నం భోజనం పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, జిల్లా నాయకులు రామకృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి పరీక్షలు చేసుకుని విత్తనాలు నాటాలి

నవతెలంగాణ -బిజినేపల్లి

మండలంలో వ్యవసాయ కళాశాల పాలెం ఆధ్వర్యంలో గంగారంలో వానాకాలంలో వేసే పంటలకు ముందస్తు సూ చనలు, మట్టిపరీక్ష పత్రాలను పంపిణీ కార్యక్రమం విత్తనాలను విత్తుకునే ముందు విత్తనశుద్ధి ప్రాము ఖ్యతను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. గంగారం నుంచి వివిధ రైతుల నుంచి సేకరించిన మట్టి నమూనాలను ల్యాబ్ పరీక్షించి మట్టి పరీక్ష పత్రాలను వంద మంది రైతులకు అందజేశారు. డాక్టర్ జెడీ సరిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ జిలుగు పచ్చిరొట్ట ఎరువులను వేసుకోవాలని సూచించారు. విత్తన శుద్ధి చేసుకునే విధానాన్ని వరి, పత్తి పంటలలో ఎలా చేసుకోవాలో వాటితో కలిగే ప్రయోజనాలను వివరించి విత్తనశుద్ధి చేసి చూపించారు. అంతేకాకుండా పత్తి విత్తనాలను కొనేటప్పుడు నాణ్యత ప్రమాణాలను ప్యాకెట్‌పై ఉన్న బార్కోడ్ ద్వారా గుర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిభూషణ్, జెడీ, సరిత, ఎం సుమలత అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫరీద్‌పాషా, ఏఈఓ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ భూముల పరిశీలన

నవతెలంగాణ - తిమ్మాజిపేట

వట్టెం రిజర్వాయర్ కట్ట వెలుపల ఉన్న ఇరిగేషన్ భూములను మంగళవారం డీఆర్డీఏ పీడీ నరసింగరావు పరిశీలించారు. రిజర్వాయర్ కోసం రైతులు తమ భూములను కోల్పోగా ప్రభుత్వం పరిహారం అందజేసింది. అయితే అట్టి భూములు ఇరిగేషన్ శాఖ పేరు మీద ధరణిలో నమోదు అయి ఉన్నది. రిజర్వాయర్ కట్టం వెలుపల ఉన్న ఖాళీ భూములను రైతులు సాగు చేసుకుం టున్నారని ఫిర్యాదులు అందడంతో జిల్లా అధికారులు స్పందించారు. మండల అధికారులతో కలిసి పీడీ నర్సింగరావు వెంకాయ పల్లి సమీపంలోని ఇరిగేషన్ శాఖకు సంబంధించిన భూములను ఆయన పరిశీలించారు. భూములు సాగు చేస్తున్న రైతుల వద్దకు వచ్చి మీకు పరిహారం అందింది కదా మళ్లీ భూములు ఎందుకు సాగుచేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్నందున రైతులకు పరిహారం ఇచ్చినందున అట్టి భూములపై రైతులకు ఎలాంటి హక్కు ఉండదని ఇరిగేషన్ శాఖ భూములను సాగు చేయరాదని ఆయన రైతులకు సూచించారు. ఆయనతోపాటు ఎంపీడీవో కరుణశ్రీ, ఏపీవో నరసింహ, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

• ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్

మహిళలు అన్నిరంగాల్లో రాణించినప్పుడే దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్యామ్స్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా "మహిళా సంక్షేమ దినోత్సవంంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు, గర్భిణులకు అన్ని విధాలుగా ము ఖ్యమంత్రి సహాయ, సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అమ్మఒడి పథకం ద్వారా 18,46,635 మంది మహిళలకు లబ్ది చేకూరు తుందని, అదేవిధంగా ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. అంతకుముందు ఆటపాటల నడుమ బతుకమ్మలతో ఎమ్మెల్యేకు మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళ సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

• కలెక్టర్ పి ఉదయ్ కుమార్



నవ తెలంగాణ- కందనూలు

దశాబ్ది తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి, సాధికారికతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మంగళవారం జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ సమావేశం మందిరంలో రాష్ట్ర వతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దశాబ్ది ఉత్సావాలలో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మాహిళా లోకం పెద్దఎత్తున తరలివచ్చారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ హాజరయ్యారు. జ్యోతిని వెలిగించి మహిళా సంక్షేమ దినోత్సవం సంబురాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్య పరిర క్షణకు, భద్రతకు, వారు అన్నిరంగాలలో రాణించేందుకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అందిస్తుందన్నారు. మహిళలు పారిశ్రామిక అభివృద్ధికి రుణాల స్వావలంబన దిశగా మహిళలు అ డుగులు వేయాలని ఆకాంక్షించారు. జాతీయ శాంపిల్ సర్వే ద్వారా జిల్లాలో పౌష్టి కాహార లోపంతో శిశు జననాల పరిస్థితిని అధిగమించేందుకు 'కేసీఆర్ పౌష్టికా హారం కిట్' అనే పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్ల సమన్వయంతో గర్భిణులకు రెండు పర్యాయాలు న్యూట్రిషన్ కిట్లను అందజేయ డమే కాక వారికి కావాల్సిన వైద్య సదుపాయాలను, మందులను ఉచితంగా అం దించిందన్నారు. రెండు సంవత్సరాల క్రితం నిర్వహించిన జాతీయ శాంపిల్ సర్వే ద్వారా జిల్లాలో సత్ఫలితాలను సాధించిందని, ఆరోగ్యకరమైన శిశువుల జననం జరుగుతున్నదన్నారు. జిల్లాలో పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు బరువు తగ్గఎత్తు లో పాలతో 4 వేలకుపైగా ఉన్న పిల్లల సంఖ్యను 179 తీసుకురావడంలో మహిళా ఉద్యోగుల పాత్ర గణనీయంగా ఉందని ఆయన అభినందించారు. మహిళా సంక్షే మానికి విప్లవాత్మక పథకాలను, కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి విజ యవంతంగా అమలు చేస్తున్నదని, మహిళల ఆరోగ్య పరిరక్షణకు, భద్రతకు, వారు అన్నిరంగాలలో రాణించేందుకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అందిస్తుందన్నారు. వీటిని ఉపయోగించుకొని ఆర్థికంగా సామాజికంగా మహిళలు ముందడుగు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. భద్రతాపరమైన విషయాల్లో మహిళలు స్వీయ భద్రతను పరిరక్షించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికల రక్తహీనతను గుర్తించి రక్తహీనతను అధిగమించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి అంగన్వాడీల్లో తప్పనిసరిగా కిచెన్ గార్డెన్ లోను ఏర్పాటు చేసి, అక్కడే పండిన తాజా కూరగాయలతో పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతకుముందు అదనపు ఎస్పీ రామేశ్వర్ మహిళా చట్టాలపై వివరించారు. మహిళలు తమ రక్షణకై 100 నెంబర్ను సంప్రదించాలని సూచించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన 50 మంది మహిళా ఉద్యోగులను శాలువాతో సత్కరించి బహుమతులను ప్రధానం చేశారు. ఆర్డీవో నాగమణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, జిల్లా భూగర్భ జల అధికారిణి రమాదేవి, డీఆర్డీవో నర్సింగ్‌రావు, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, ఎల్డీఎం కౌశల్, కిషోర్ పాండే, డీపీఎం అరుణాదేవి, సీడీపీవో సంగీత, శ్రీనిధి, ఆర్ఎం మ హేంద్ర, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలి

• సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారంకోసం త్వరలో చేపట్టే సమ్మెకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరికీ జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్. చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలో 50వేల మంది గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది పనిచేస్తున్నారని వారిలో పారిశుద్ధ కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు బిల్‌కలెక్టర్లు, వివిధ క్యాటగిరీలలో 20 నుంచి 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. వివిధ కేటగిరీలో పనిచేసే వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటివి, ప్రభుత్వ సంక్షేమ పథకా లను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తయిన నేటికీ గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, జీవో నెంబర్ 51 తీసుకువచ్చి మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టి గ్రామపంచాయతీ కార్మికులను అనేక ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలు చేపట్టడం జరుగుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షురాలు ఎల్లమ్మ, గ్రామ పంచాయతీ కార్మికులు మల్లయ్య, రవీందర్, రాఘవేందర్, రవి, వెంకటయ్య, రాముడు, మద్దిలేటి, చెన్నమ్మ, గౌరమ్మ, సకినాబేగం, మసమ్మ, బాలమ్మ, చిన్న బాలమ్మ, జ్యోతి, చంద్రకళ, బాలీశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక సాంకేతికతతో డిజిటల్ తరగతి గదులు

• డీఈఓ గోవిందరాజులు



నవతెలంగాణ -కందనూలు/బిజినేపల్లి

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సాధించిన పురోగతి సమాజంలోని అట్టుడుగున ఉన్నవారికి ఉపయోగపడినప్పుడే సార్థకత అని డీఈవో గోవిందరాజులు అన్నారు. మనఊరు -మనబడి కింద తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని 65 ఉన్నత పాఠశాలలకు మొదటి విడత డిజిటల్ పాఠాలు బోధించేలా 79 ఇంచుల అత్యాధునిక టీవీలను సమకూర్చిందన్నారు. ఒక్కో టీవీకి రూ. 5లక్షలతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మంగళవారం బిజినపల్లి పాలెం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ టీవీలను డీఈఓ గోవిందరాజులు పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేసి, ఏకరూప దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20 నుంచి డిజిటల్ తరగతి గదులు అందుబాటులోకి రానున్నట్లు ఆయన తెలిపారు. సమాచార సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు నేటి సమాజానికి ఉపయోగపడడమే కాకుండా భావితరాలను తీర్చిదిద్దడానికి ఉపయోగించుకోవాలనే విధాన నిర్ణయం ప్రభుత్వం తీసుకున్నదన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకే పరిమితమైన డిజిటల్ పాఠాలను ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. కేబుల్ టివి ద్వారా పాఠశాలలో ఉన్న విద్యార్థులకు నూతన విధానంలో డిజిటల్ పాఠాలు అందుతాయన్నారు. పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన సూచించారు. డిజిటల్ తరగతి గదుల భద్రతా తదితర వివరాలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. మెరుగైన ఫలితాలు వచ్చేలా ప్రణాళిక బద్ధంగా తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. ఆయనతోపాటు వెంట ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెకు వెళ్తామని మంగళవారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్స్ పర్వతాలు, గణేష్‌లకు సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 51 సవరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటిని యధాతథిగా కొనసాగించాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగిన, మరణించిన సిబ్బంది కుటుంబానికి లక్ష రూపాయల నష్టప రిహా రం ప్రభుత్వమే ఇవ్వాలని, దీని అమలు పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లిం చాలని, పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా, గ్రాటివిటీ గుర్తింపు కార్డులు ఇవ్వాల న్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చే యాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని, పలు డిమాం డ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, మండల సీఐటీయూ కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి, యూనియన్ ఉపాధ్యక్షురాలు ఎల్లమ్మ, కార్యదర్శి చంద్రయ్య, గ్రామపంచాయతీ కార్మికులు మద్దిలేటి, రవీందర్, మల్లయ్య, రాఘవేందర్, రవి, రాముడు, చెన్నమ్మ, గౌరమ్మ, సకినా బేగం, కల్మూరి మసమ్మ ,బాలమ్మ, చిన్న బాలమ్మ, జ్యోతి, చంద్రకళ, బాలేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి

• కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ

నవతెలంగాణ- కందనూలు

నిరుపేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలివ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకే కుటుంబంలో ఎక్కువమంది చిన్నచిన్న ఇండ్లలో నివసిస్తున్నారన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో కొన్ని గ్రామాల్లో డబల్ బెడ్రూం ఇల్లు కట్టించిన పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలం గాణ ప్రభుత్వం డబల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం కొన్నిగ్రామాల్లో ఇండ్ల పట్టాలిచ్చి మళ్లీ తీసుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, ఆ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి ద్వారా అర్హులైన వారికి మూడు లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు పర్వతాలు, ఆర్ శ్రీనివాస్, కే గీత, దేశనాయక్, నరసింహ, శ్రీనివాస్, శివ, కాశన్న, బాలేశ్వర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పోరాట ఫలితమే వికలాంగుల పెన్షన్ పెంపు

• జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్



నవతెలంగాణ -కందనూలు

ఎన్‌పీఆర్‌డీ పోరాటం ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచిందని, వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించే వరకు ఉద్యమం చేస్తామని ఎన్‌పీఆర్‌డీ కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ హెచ్చరించారు. మంగళవా రం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్వర్యంలో గతఏడాది నుంచి ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ 10వేలకు పెంచాలని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉద్యమాలు చేశామని తెలిపారు. ఏప్రిల్, మే నెలల్లో గ్రామస్థాయిలో రెండు నెలలపాటు ఉద్యమాలు చేశామన్నారు. ఉద్యమాల ఫలితంగానే రాష్ట్ర ముఖ్య మంత్రి మంచిర్యాల జిల్లాలో జరిగిన బహిరంగ సభలో వికలాంగుల పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచుతున్నామని ప్రకటించి జూలై నుంచి అమలు చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ పెన్షన్ పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, పెన్షన్ 10వేలకు పెంచేవరకు వికలాంగులు ఐక్యంగా ఉద్యమాలు చేయాలని చేయాలని కోరారు. ఈ నెల నుంచి ప్రారంభమవుతున్న సర్వేలో వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, బాలస్వామి, దశరథం, జంగయ్య, జగదీష్, బండపల్లి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ -బిజినేపల్లి



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలో భాగంగా మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ ప్రభుతవఁం పేదలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ప్రారంభించి పేద విద్యార్థులకు నా ణ్యమైన విద్యతోపాటుభోజనం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురుకుల పాఠశాల లో చదివే నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్న తశిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కు అందజేత



నవతెలంగాణ -వంగూరు

సీఎం సహాయ నిధి చెక్కులు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన సామపద్మకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.40 వేల చెక్కును మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, జగన్, సాయిరెడ్డి, ఎల్లయ్య, ధర్మారెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపులేని పాఠశాలలను రద్దుచేయాలి



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్, ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేకంగా పరోక్షంగా దాడులు చేస్తామని డిమాండ్ చేశారు. గుర్తింపులేని పాఠశాలలను ప్రభుత్వం తక్షణమే రద్దుచేయాలని లేనిపక్షంలో పాఠశాల యజమానులపై దాడులు చేసి అడ్డుకుంటామన్నారు. పాఠశాలలో పుస్తకాల అమ్ముతున్న వాటిని తక్షణమే సీల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఏఐ ఎస్ఎఫ్ తరుణ్, సందీప్, సతీష్, మల్లికార్జున్, ప్రవీణ్ కుమార్, నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు అగాహన సదస్సు

నవ తెలంగాణ -బిజినేపల్లి

వట్టెం జవహర్ నవోదయ విద్యాలయం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో మంగళ వారం జిల్లాస్థాయి అవగా హనసదస్సు నిర్వహించారు. నవోదయ ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అసి స్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు హాజరు కాగా, జోతిభా పూలే పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విఘ్నేశ్వరి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. రాజశేఖర్‌రావ్ ప్రసంగిస్తూ ప్రపంచ దేశాల సమాఖ్యకు మనదేశం అధ్యక్షత వహించి, మార్గనిర్దేశం చేయడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రాధాన్యతను, లక్ష్యాలను, మన దేశ పాత్రను క్షుణ్ణంగా వివరిస్తూ, బలమైన ఆదర్శవంతమైన ప్రపంచ రూపకల్పన, ప్రపంచ దేశాల ఆర్థిక విద్యా వ్యవస్థలను వృద్ధి చేయడం, వివిధ దేశాల పరస్పర సహకారం, విశ్వ శాంతి అంతర్జాతీయ అవగాహన తదితర లక్ష్యాల సాధనే ధ్యేయంగా మన దేశం కృషిచేస్తూ అంతర్జాతీయ స్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అలాగే 2020 జాతీయ విద్యావిధానం, జాతీయ(ఫౌండేషన్ లిటరసీ మరియు న్యూమరసి) మిషన్‌కింద అన్ని స్థాయిల విద్యార్థుల అక్షరాస్యతా స్థాయి పెంపొందించి సర్వతో ముఖాభివృద్ధి సాధించేలా మన దేశం పాటుబడుతుందని చెప్పారు. ఇందుకు సంభందించి పలు అంశాలలో ఉపాధ్యాయులకు తర్ఫీదు నిచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు తిరిగి విద్యార్థులకు, సమాజానికి ఆవశ్యకతను, మన బాధ్యతను తెలియ పరచాలని ఆయన కోరారు.



ఏడాది కోమారు.. ఈ మొక్క తీరేవేరు..!



కోస్గి : ఎండ తీవ్రతలు ఎక్కువైతే అన్ని మొక్కలు ఎండిపో వడమో లేకా.. వాటి ఆకులు,పూలు వాడిపోతుండడం చూస్తుంటాం.. కానీ ఏడాది కోమారు కేవలం ఎండలు బాగా కా స్తున్న తరుణంలో మాత్రమే పూసిన ఈ పుష్పం అందర్నీ ఆకట్టుకుంటోంది.కోస్గిపురపాలిక పరిధిలోని వరుణ్ కాం ఫ్లెక్స్ టెర్రస్ గార్డెన్‌లో పూసిన ఈ అరుదైన పు ష్పం మంగళవారం దర్శనమిచ్చింది. విశాఖపట్నం నుంచి తెచ్చిన ఈ మొక్క ఏటా వేసవిలో ఒకే ఒక పుష్పం పూస్తూ వస్తున్నదని గృహిణి సుమ లత తెలిపారు. బ్లడ్ లిల్లి, బాల్ లిల్లీ, ఫైర్ బాల్ లిల్లి గా పిలువబడే ఈ జాతి మొక్క ను స్కాడొక్సస్ మల్టీ ఫ్లోరస్ అనే శాస్త్రీయ నామంతో పిలు స్తారాని వృక్షశాస్త్ర బోధకులు వార్ల మల్లేశం తెలిపారు. ఏక దళ బీజా వర్గం లోని అమరల్లిడేసి కుటుంబానికి చెందిన ఈ మొక్క దుంపను ఒక్క సారి భూమిలో నాటితే ఇక దానికి చావే ఉండదని ఏటా వేసవి కాల ంలో 45డిగ్రీల ఊష్ణగ్రత దాటితే మొగ్గ తోడిగి పువ్వు పూస్తుందని తెలి పారు. అరుదైనఈ దృశ్యం కోసం ప్రకృతి ప్రేమికులు వేచి చూస్తుంటారని చెప్పారు.

వేతనాలు పెంచాలని ముఖ్యమంత్రికి వినతి



గట్టు : తమ వేతనాలు పెంచాలని కోరుతూ గ్రామీణాభివృద్ధి శాఖలో పని చేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి ఉపాధి హామీ ఉద్యోగులు తమ గోడును వివరించారు. ఈ సందర్భంలో 70 మంది ఎమ్మెల్యేలు పే స్కేల్ గురించి ఇచ్చినటువంటి సిఫారసు లేఖలను జత చేసి బుక్ రూపంలో అందజేశారు. ఉపాధి హామీ ఉద్యోగులు అనేక అభివృద్ధి కార్యక్రమాలు 18 డిపార్ట్మెంట్లతో కలిసి పనిచేస్తున్న ప్పటికీ చాలీచాలని జీతాలు ఉన్నాయని ముఖ్యమంత్రికి వివరించారు ఏ విధంగా అయితే గ్రామీణ అభివృద్ధిలో సెర్ప్ వాళ్లకు ఇచ్చిన విధంగానే అదే శాఖలో పని చేస్తున్న తమకు పే స్కేల్ ఇవ్వాలని కోరారు.

పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచాలి



ఊట్కూర్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంఈఓ వెంకటయ్య సూచించారు. మంగళవారం మండలంలోని నిడుగుర్తి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ సూచించిన రోజువారీ షెడ్యూల్ ప్రకారం పాఠశాలలు తప్పనిసరిగా కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు.. మనబడి పనితీరును పరిశీలించి గడువులోపు పూర్తి చేసి ప్రారంభించాలని, అందుకు తగట్టు పనిలో వేగం పెంచాలని చైర్మన్లకు సూచించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించేందుకు ఏర్పాట్లు చేసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, మం డల విద్యాధికారి వెంకటయ్య ఉపాధ్యాయులు పద్మ , సునీత , వెంక టప్ప , సుజాత , సలాం , లియాకత్, శ్రీనివాస్, ఎస్ ఎంసీ తెలుగు మీడియం చైర్మన్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి



ధన్వాడ : ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం సర్వే రిపోర్టును బయట పెట్టి ఖాళీ స్థలంలో డిగ్రీ కళాశాల లేదా పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొడిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం తాహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి అండతో ప్రభుత్వ క్రీడా మైదానాన్ని కబ్జాలు చేస్తున్నారని ప్రశ్నించారు. అధికార పార్టీకి చెందిన నాయకుల అండతో సర్వే రిపోర్టును దాచి పెడుతున్నారని ఆరోపించారు. తక్షణమే క్రీడా మైదానం సర్వే హద్దులను నిర్ధారించి అక్రమ నిర్మాణాలకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో "సేవ్ ధన్వాడ క్రీడా మైదానం" పేరుతో బీఎస్పీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తున్నామని అందుకు ధన్వాడ యువత సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి యాదవ్,ప్రధాన కార్యదర్శి మొగులయ్య,బీఎస్పీ నాయకులు వెంకట్ రాములు, తిమ్మరాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం



ఊట్కూర్ : కార్మికశాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మంగళవారం మండలంలోని పెద్దపొర్ల గ్రామంలోని రైతువేదిక భవనంలో ఉచిత వైద్య శిబిరం (హెల్త్ చెకప్) నిర్వహించారు. కార్మిక శాఖ నుంచి గుర్తింపుకార్డు పొందితే జరిగే లాభాలను ఐఎఫ్టీయూ నాయకులు కిరణ్ , కనక రాయుడు, ఈశ్వర్ కార్మికులకు అవగాహన కల్పించారు. కార్మిక శాఖ నుంచి గుర్తింపు పొందిన కార్డు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ అబ్దుల్ నయ్యూం , వైద్య సిబ్బంది , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దయాకర్ రెడ్డి సేవలు మరువలేనివి

మరికల్ : కే.శే. మాజీ ఎమ్మెల్యే, కొత్తకోట దయాకర్ రెడ్డి అకాల మరణం బాధాకరమని మరికల్ యువక మండలి మాజీ అధ్యక్షులు కురువ మల్లేష్ అన్నారు. మంగళవారం మరికల్‌లో దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికల్ మండలకేంద్రంలో అప్పట్లో దయాకర్‌రెడ్డి హయాంలో సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాల వివిధ గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు విద్యుత్ సబ్‌స్టేషన్లు, నిరుపే దలకు ఇండ్లస్థలాలు మంజూరు చేసిన ఘనత దయాకర్ రెడ్డికే దక్కిందన్నారు. మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి అకాల మరణం పట్ల మరికల్ మండలంలోని ప్రతిగ్రామంలో శ్రద్ధాంజలి కార్యక్రమాలను నిర్వహి ంచారు.సురిటి చంద్రశేఖర్ మాట్లాడారు. అనంతరం స్థానిక విలేకరుల ఆధ్వర్యంలో దయాకర్‌రెడ్డికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు హరీష్ కుమార్, కోండన్న, హుసేన్ ఖాన్, మేస్త్రి కృష్ణయ్య, పి .వెంకటేష్, మరికల్ మండల విలేకరులు రవికుమార్, సయ్యద్, ఇమాంసాబ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో ... ప్రజాప్రతినిధులు సహకరించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం నూతన ఐడీఓసీ కార్యాలయంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, గ్రంథాలయ చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- జెడ్పీ చైర్పర్సన్ సరిత

ధరూర్ : సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని జెడ్పీ చైర్పర్సన్ సరిత అన్నారు. మంగళవారం బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా సంక్షేమ దినోత్సవానికి కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహిళా సంక్షేమంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉత్సవాలు జరుపుకోవడం శుభ పరిణామం అన్నారు. ముఖ్యమంత్రి మహిళల ఆత్మగౌరవం పెంచేలా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. స్త్రీలే గమనం, స్త్రీలే జననం స్త్రీలు లేని సమాజం ఊహించుకోలేనిదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో మహిళలకు వెన్నంటి ఉండే అమ్మఒడి, కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రిషన్ తదితర పథకాలు మరింత ఖ్యాతిని పెంచాయని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చి మహిళల గౌరవాన్ని పెంచిదన్నారు. మహిళలు ఏం చేయగలుగుతారు అనే నినాదం తొలగించి అన్ని రంగాలలో మహిళలు ముందుకు పోతున్నట్లు తెలిపారు. ఎక్కడ మహిమలు గౌరవించ బడుతుందో అక్కడ లక్ష్మీ తాండవిస్తుందని జెడ్పి చైర్ పర్సన్ అన్నారు. మహిళలు దేనిలో తక్కువ కాదని అన్ని రంగాలలో ముందంజలో ఉన్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బాల సదన్ చిన్నారులుచేసిన నృత్య ప్రదర్శనలు జిల్లా లోనే కాక రాష్ట్ర స్థాయిలో కూడా ప్రసిద్ధి చెందాలని అన్నారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో మహిళ దినోత్సవం ప్రాధాన్యత సంతరించుకున్నదని తెలిపారు. మహిళలు తల్లీ బిడ్డల సంక్షేమ మే సమాజ ప్రగతికి తొలి మెట్టని, గర్భిణులు, బాలింతలు, చిన్నారులలో పౌష్టికహారం లోపం, రక్త హీనత నివారణకు తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పిల్లలో సమస్య పోవడానికి బాలామృతం, న్యూట్రిషన్ కల్పించడం జరిగిందన్నారు. వితంతువులకు పెన్షన్ కల్పించినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. మహిళా ఉద్యోగులకు ఆరు నెలల మీటర్నరీ లీవ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐ డీ ఓ సి లో పని చేసే మహిళ ఉద్యోగులకు క్రాష్ అనే సౌకర్యం కల్పించి



దరూర్‌లో..

ఎలాంటి ఇబ్బంది లేకుండా మహిళా లు ఉద్యోగం చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు అంగన్వాడి కేంద్రాలు బలహీనంగా ఉండేవని, రాష్ట్రం ఏర్పడ్డాక కేంద్రాలను బలోపేతం చేసి గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారం, గుడ్లు, న్యూట్రిషన్ అందజేస్తున్నట్లు తెలిపారు. రూ. 3400 ఉన్న అంగన్వాడీల జీతం నేడు రూ.13వేలకు పెంచడం జరిగిందన్నారు గ్రామాలలో ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలలో అంగన్వాడీ టీచర్లు పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఉత్తమ మహిళలకు ప్రశంసాపత్రాలు అంద జేశారు. బాలసదనం విద్యార్థులు చేసి నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో, మహిళా శిశు సంక్షేమ శాఖఅధికారి ముసాయిదా బేగం,గ్రంథాలయ చైర్మన్ రామన్‌గౌడ్, డీఆర్‌డీఓ ఉమాదేవి, జిల్లా అధికారులు, అంగ న్వాడీ టీచర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకూ.. మహిళా సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జీపీ శెట్టి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష , అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్, మున్సిపల్ చైర్ పర్సన్,జెడ్పీటీసీ అంజలి రాములు ముదిరాజ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాక్షాత్తు కలెక్టర్ ఎదురుగానే మహిళలను కించపరిచే విధంగా సభా వేదిక ముందు భూమిపై మహిళలు కూర్చున్నారు. మహిళలకు ఇచ్చే గౌరవం ఏపాటిదో ఇట్టే అర్థమవుతుందని కొందరు మహిళలు వాపోయారు. మహిళా సంక్షేమ దినోత్సవంకు హాజరైన మహిళలను కింద కూర్చోబెట్టడం గమనించి విజువల్స్ తీయగా అది గమనించిన అధికారులు తర్వాత కుర్చీలను తెప్పించి కుర్చీలపై మహిళలను కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేటజిల్లా అభివృద్ధిలో మహిళలు ముందు కురావాలని అన్నారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రా లలో ప్రీస్కూళ్లను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా విద్యకు పెద్దపీట వేసిందని ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలు, షీ టీమ్స్, సఖి కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ప్రతి నెల జిల్లా ఎస్పీతో సమావేశం ఏర్పాటు చేసి మహిళల సమస్యలు ఉంటే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనాథ పిల్లలకు గురుకు లాలలో చేర్పించడం జరుగుతుందని, జోగిని స్త్రీల పిల్లలను కూడా చేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. నారాయ ణపేట జిల్లాలో మహిళా రుణాలు రూ.144 కోట్లు వచ్చాయ న్నారు. అనంతరం జిల్లాలోని మహిళా సంఘాల కు రూ.10 కోట్ల బ్యాంకు రుణాల చెక్కులను అందజేశారు. శ్రీనిధి క్రింద రూ.1 కోటి, కోయిలకొండ మహిళా సంఘాల సభ్యులకు రూ.24 లక్షల చెక్కు అందజేశారు. జెడ్పీటీసీ అంజలి రాములు ముదిరాజ్, ఏఎంసీ చైర్ పర్సన్ ఎం. జ్యోతి రాజు మాట్లాడారు. ఉత్తమ మహిళలకు అవార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోయిలకొండ శశికళ , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం జ్యోతి, దామరగిద్ద జెడ్పీటీసీ, షీ టీం ఎస్సై సుధా మాధురి, వేద, సర్పంచులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..



నారాయణపేటలో..

మహిళా సంక్షేమంలో తెలంగాణ అగ్రస్థానం : ఎమ్మెల్యే



ఉండవల్లి : మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మంగళవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అల్లంపూర్ చౌరస్తాలోని ఏ జీ ఆర్ ఫంక్షన్ హాల్‌లో మహిళా సంక్షేమంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆడబిడ్డలకు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యా వైద్యం , సంక్షేమం తదితర రంగాల్లోనూ మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నట్లు వివరించారు. అంగన్‌వాడీ వర్కర్ల జీతాలు పెంచి కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని తెలిపారు. పొదుపు సంఘాల అభివృద్ధికి మహిళలకు ప్రభుత్వం పరంగా బ్యాంకు రుణాలు అధికంగా అందించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయంగా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు.నేటి సమాజంలో మహిళ లేనిదే వ్యవస్థ లేదని మహిళలు మహారా ణులుగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్లు , ఎంపీపీలు , ఎంపీడీవోలు, ఏపీఎంలు, సీసీలు , మహిళా సంఘం అధ్యక్షులు, సభ్యులు , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు

- మహబూబ్ నగర్ డివిజన్ సూపరింటెండెంట్ అలీమ్

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్‌లో ప్రజల సౌకర్యార్థం కోసం ఆధార్ సేవలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటున్నాయని మహబూబ్ నగర్ డివిజన్ సూపరింటెండెంట్ అలీమ్ అన్నారు. మంగళవారం పోస్ట్ ఆఫీస్‌లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్‌లో స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు ఆధార్ ఉచితం, బయోమెట్రిక్ నమోదు 5 నుంచి 7 సంవత్సరంల వరకు 15 నుంచి 17 సంవత్సరాల వరకు ఉచితమని అన్నారు.



ఇతర బయోమెట్రిక్ నవీకరణకు 100లు రుసుము, చిరునామా ఫోన్ నెంబర్ లింక్ మార్పిడి కోసం రూ.50 రూపాయలు డాక్యుమెంట్ నవీకరణ కోసం రూ.50లు ఆధార్ ప్రింట్ కార్డు కోసం రూ.30లు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోస్టాఫీస్‌లో ఎన్నో స్కీంలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీ. రవికుమార్ పాల్గొన్నారు.

రైతులకు ట్రాన్స్‌ఫర్ డబ్బులు అకౌంట్లోకి..

- పీఏసీఎస్ ఇన్చార్జి చైర్మన్ ఎం లక్ష్మణ్

నర్వ : నర్వ నూతన పీ ఏ సీ ఎస్ చైర్మన్ ఎన్నిక అనంతరం నూతన చైర్మన్ అయిన ఒక నెలలోనే రైతుల ఖాతాల్లో ట్రాన్స్ఫర్ డబ్బులను జమ చేయడం జరుగుతుందని ఇన్చార్జి పీఏసీఎస్ చైర్మన్ ఎం లక్ష్మణ్ తెలిపారు.మంగళవారం నర్వ మండల కేంద్రంలోని సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మీ కాంత్ రెడ్డి సొసైటీ కి చేసింది ఏమీ లేదని , ఆయన ఒక వాట్సాప్ చైర్మన్ మాత్రమే నని, సొసైటీ కి చైర్మన్ లాగా ఏనాడు కూడా సేవలు చేయలేదన్నారు. రైతులకు రుణ విముక్తి కోసం ఒప్పుకున్న 30 లక్షల రూపాయలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పాలకవర్గ సభ్యులకు ఈనాడు కూడా విలువనిచ్చింది లేదని ఎద్దేవా చేశారు.అవిశ్వాస తీర్మానానికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని కేవలం పాలకవర్గ సభ్యులతో కలుపుగోలు లేకపోవడంతో పాటు ఒంటెద్దు పోకడ పోవడం వల్లనే అవిశ్వాస తీర్మానానికి వెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాయికోడు గ్రామ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2019 ఫిబ్రవరిలో చైర్మన్గా లక్ష్మీకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఇప్పటివరకు సొసైటీ కి చేసింది ఏమి లేదన్నారు. సొసైటీ డబ్బులు చైర్మన్ సంతకం లేకుండా సభ్యుల అకౌంట్లోకి ఎలా వెళతాయో వివరణ ఇవ్వాలన్నారు. సొసైటీ కి సంబంధించిన డబ్బులు రూ.46 లక్షలు ఎవరెవరి అకౌంట్లో ఉన్నాయో వివరించాలన్నారు.1500 బస్తాల వరి కొనుగోలు అవకతవకలు జరిగాయని సోషల్ మీడియాలో, పేపర్లలో వార్తలు ప్రచురితమైన కూడా విచారణ చేయించడం జరగలేదు. పాలకవర్గ సభ్యులకు సమాచారాన్ని ఇచ్చి బహిరంగ సభ నిర్వహించి విచారణ చేపట్టి ఉంటే రైతులకు అసలు విషయము తెలిసేదన్నారు. సొసైటీ లో జరిగిన అవకతవకలపై విచారణకు రమ్మంటే నాకు సంబంధము లేదనడం సరికాదన్నారు.120 మంది రైతుల తరపున 30 లక్షల రూపాయలు సొసైటీకి కట్టాల్సి ఉన్నదని, ఆ 30 లక్షలను తక్షణమే కట్టాలన్నారు. ఇంకా రైతులపై చిత్తశుద్ధి ఉంటే జూన్ 30 వరకు ఓ టి ఎస్ గడువు ఉన్నది ఇంకా 160 మంది రైతులు రుణాలను చెల్లించవలసి ఉన్నది వారికి కూడా రుణ విముక్తిని కల్పించి డబ్బులను చెల్లించే విధంగా చూడాలన్నారు. రైతుల తరపున తను ఒప్పుకున్న డబ్బులను సొసైటీకి చెల్లించకుండా లాస్ ఆఫ్ పే కింద సొసైటీ నష్టాల్లో ఉన్నదని తీర్మానం చేసి పంపించడం ఇలా సరిపోతుందన్నారు. అట్టి తీర్మానం ఒక చైర్మన్ మాత్రమే చేస్తే సరిపోతుందా.. పాలకవర్గ సభ్యుల సంతకాలు ఎవరి లేకుండా అని సొసైటీ నష్టాల్లో ఉందని ఉన్నతాధికారులకు పంపడం ఎంతవరకు కరెక్టు అన్నారు. సొసైటీలో అవిశ్వాస తీర్మానానికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని, కేవలం పాలకవర్గ సభ్యులను గౌరవించి కలుపుగోలుతనం లేకపోవడంతో పాటు ఏకపక్ష నిర్ణయాలను తీసుకోవడం ద్వారానే ఈ అవిశ్వాస తీర్మానానికి అందరం కూడా ముక్తకంఠంతో అంగీకరించి డీసీఓకు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎంపీపీ జయరాములు, ఆయా గ్రామాల సర్పంచులు పలకవర్గ సభ్యులు మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానానికి ఎమ్మెల్యేని ఉసిగొలిపి నాపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యేను టార్గెట్ చేసి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. కార్యక్రమంలో డీసీఓ కోదండరాం, సిబ్బంది రాంగోపాల్, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు చిన్నయ్య, మండల నాయకులు దండు అయ్యప్ప, హనుమంత్ రెడ్డి, వెంకటేశ్వరరావు, ఆయా గ్రామాల డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ రాజీనామా ఆమోదం

పీఏసీఎస్ చైర్మన్ పదవికి సోమవారం బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని సీఈఓ ఉదయ్ కుమార్ కు అందజేయడం జరిగింది. చైర్మన్ చేసిన రాజీనామాను ఆమోదించడం జరిగిందని ఆత్మకూరు డీసీఓ కోదండరాం తెలిపారు. మంగళవారం నర్వ వైస్ చైర్మన్ లక్ష్మణ్ తోపాటు పాలకవర్గ సభ్యులతో సమావేశమై చైర్మన్ రాజీనామా, అవిశ్వాస తీర్మానంపై చర్చించారు. వారం రోజుల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూతన చైర్మన్‌ను పాలకవర్గ సభ్యులతో కలిసి ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు.అనంతరం నూతన చైర్మన్ సొసైటీ కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

దయాకర్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



కోస్గి : మక్తల్ మాజీ శాసనసభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని తెలుగుదేశం పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి డీ.కే.రాములు అన్నారు. మంగళ వారం పట్టణంలోని శివాజీ కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు దశాబ్దాల పాటు పార్టీ ప్రతిష్ట కోసం ఎంతో కృషిచేసిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులకు వెన్నంటి ఉంటూ కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోవద్దని ధైర్యాన్ని ఇచ్చిన నాయకుడు దయాకర్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీలో జాతీయస్థాయిలో పార్టీ ప్రతిష్ట కోసం అధ్యక్షులు చంద్రబాబు నాయుడుతో కలిసి ఉండే నాయకుడని, మూడు దశాబ్దాలుగా కొడంగల్ నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలకు వెన్నంటి ఉంటూ పలు మార్లు కొడంగల్ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమల్లో పాల్గొనే వారని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన వారికి ఆదుకున్న సందర్భాలు అనేకం అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అచ్యుతరెడ్డి ,కుమ్మరి అంజిలయ్య , సాయిరెడ్డి , అమృతా రెడ్డిలతో పాటు పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి : పీడీఎస్‌యూ

ధరూరు : ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీం పాషా , జిల్లా కార్యదర్శి హరీష్‌లు అన్నారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని ఏవో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చర్యలు తీసుకోకుండా విద్యాశాఖాధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. టాలెంట్, కాన్సెప్ట్, టెక్నో తదితర ఆకర్షణీయమైన పేర్లతో మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. నర్సరీ నుంచే ఐఐటీ, జేఈఈ, మెయిన్స్ తదితర పేర్లతో విచ్చలవిడిగా, దనార్జనే ధ్యేయంగా విద్యా వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్మిషన్ ఫీజ్, పుస్తకాలు, యూనిఫాం పేర మరో రకంగా దోపిడీకి పాల్పడు తున్నారన్నారు. పాఠశాలలకు హాస్టల్స్ అనుమతి లేకుండా నిర్వహి స్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జిల్లా కేంద్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టి, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, సమయానికి పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించాలన్నారు.ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, ప్రభుత్వ విద్యాసంస్థలను పటిష్ఠం చేయాలన్నారు.

